ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం, 09 డిసెంబర్ 2023 5 పేజీలు


## పైరవీలకు పరిమితమైన యూనియన్ లను ఓడించండి

-సిఐటియు నాయకులు



**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో రెండు యూనియన్లు గెలిచి ఉండి కనీసం స్ట్రక్చర్ సమావేశాల నిర్వహణ కోసం యాజమాన్యంపై ఒత్తిడి తేకుండా పైరవీలపై దృష్టి పెట్టిన టీబీజీకేఎస్, ఏఐటియుసి సంఘాలను ఓడించాలని, ప్రభుత్వ అనుబంధ సంఘాలతో కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని సిఐటియు నాయకులు అన్నారు. శుక్రవారం కాసిపేట-2 గనిపై ఫిట్ సెక్రటరీ బుద్దే.సురేష్ అధ్యక్షతన జరిగిన ద్వార సమావేశంలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నాగరాజు గోపాల్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల పలు సమస్యల పరిష్కారానికై యాజమాన్యం ముందుకు తీసుకెళ్తూ పోరాడుతున్న సిఐటియు ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. స్ట్రక్చర్ సమావేశాలు అనేవి లేకుండా కేవలం క్వార్టర్ల పైరవీలు డిప్యూటేషన్ల పైరవిలతో ఆరు సంవత్సరాల కాలం గడిపిన ఈ 2సంఘాల తీరును గమనించాలని కోరారు. చివరకు గని స్థాయిలో జరిగే మైన్స్, సేఫ్టీ కమిటీలలో మాట్లాడి కార్మికులకు సమయానికి ఇవ్వాల్సిన టూల్స్, బూట్లు, గరం కోట్లు లాంటివి యాజమాన్యంచే ఇప్పించనప్పుడు ఏరియాలో గెలిచి ఏం లాభం అని ప్రశ్నించారు. ప్రభుత్వ అనుబంధ సంఘాలతో కార్మికులకు ఒరిగేది ఏమీ లేదని మెడికల్ పైరవీలు మరిన్ని పెరుగుతాయనీ, ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో టీబీజీకేఎస్ యూనియన్ ఓటమి ఖాయమైనదని, పలు సమస్యలపై వినతి పత్రాలు నిరసనలు నల్లబ్యాడ్జీలతో సిఐటియు ముందు కదిలితేనే మిగిలిన సంఘాలు సైతం కదులుతున్నాయని అన్నారు. నేడు సీఐటీయూ సొంత ఇంటి కల, క్వార్టర్ ఉంటే ఇన్కం టాక్స్ ఎక్కువగా పడుతుందని చెపుతూ కార్మికులను చైతన్యం చేయడంతో అన్ని యూనియన్లు నేడు అదే రాగాలు ఎత్తుకున్నాయని, ఈ విషయాలు గమనించి నిజాయితీగా అన్ని సంఘాలను కదిలిస్తూ, కలుపుకొని పనిచేసే సిఐటియును ఉదయించే సూర్యుని గుర్తును ఈసారి గెలిపించి కార్మికుల పలు పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సిఐటియు ఏరియాలో చేస్తున్న పోరాటంలో తాము సైతం భాగస్వామ్యం అవుతామంటూ సురేష్, శ్రీకాంత్, రమేష్ తో పాటు అర్జున్ జీవి రాజేశ్వర్, రాజశేఖర్ కార్మికులు స్వచ్ఛందంగా సిఐటియు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ అల్లి.రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, నాగవెల్లి శ్రీధర్ గని కార్మికులు పాల్గొన్నారు.

# సిరుల మాగాణి సింగరేణి సంస్థను కేసీఆర్ బలహీన సంస్థగా చేశారు

-ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**


మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు ఇరవై ఏడు వేల కోట్ల రూపాయల బకాయి చేశారని, సిరుల మాగాణి సింగరేణి సంస్థను బలహీన సంస్థగా చేసి, రాష్ట్రంలో రాక్షస పాలన చేశారని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలుపొందాక డాక్టర్ వివేక్ వెంకటస్వామి మొదటిసారి మందమర్రికి విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అపూర్వ ఘన స్వాగతం పలికారు. మొదటగా శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సాయి బాబా ఆలయం ముందుగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఐఎన్టియూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ ను పూలమాలలతో, శాలువాలతో, పుష్ప గుచ్చాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఇంటి



ముందర ఏర్పాటు చేసిన సమావేశంలో వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల హామీపై, వికలాంగులకు ఉద్యోగం కల్పించే ఫైల్ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి సంతకం చేశారని తెలిపారు. నేను ఇష్టంగా ఎంపి గా పోటీ చేయాలనే కోరుకున్నానని, ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేశానని ఈ గెలుపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టంతో, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందానని అన్నారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణ చేస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తాడిచర్ల గనులను ప్రైవేట్ పరం చేశాడని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్ పద్ధతిలో స్థానికులను నియమించకుండా, బయటి వారిని నియమించుకుంటూ స్థానిక యువకులకు అన్యాయం చేస్తున్నారని ఐఎన్టియుసి నాయకులు నాకు తెలిపారని, ఈ నియామకాల విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సింగరేణిలో మునుపటి జీవో ప్రకారం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి సింగరేణి ప్రాంతంలో సమకూరుతున్న సీఎస్ఆర్, డీఎమ్ఎఫ్టి నిధులను ఇక్కడి సింగరేణి ప్రాంత అభివృద్ధికి వాడుకునే సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరాతానని తెలిపారు. రానున్న సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టియుసి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులను వివేక్ కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, యాదవ సంఘం అధ్యక్షులు బండి సదానందం, నాయకులు దుర్గం నరేష్, గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, రాయబారపు కిరణ్, జావిద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టేక్డీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన

బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్.



**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ శిఖర్ కైలాష్ టేక్డి ఆలయాన్ని శుక్రవారం బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్. దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పార్టీ సృష్టికర్త బిఆరెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు,త్వరగా కోలుకొని తెలంగాణ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మొక్కుకున్నారు.తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్ని అన్నారు.అనుకోకుండా ప్రమాదం బారిన పడడం చాలా విచారించ దగిన విషయమని మనమందరం మాజీ ముఖ్య మంత్రి కేసిఆర్ త్వరగా కోలుకోవాలని మనమందరం భావించాలని అన్నారు. అదేవిధంగా భక్తుల కోసం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి బోజనాలు చేశారు. శ్రీ. కృష్ణ హాస్పిటల్ డా.క్రాంతి కుమార్ అధ్వర్యంలో అక్కడ నిర్వహించిన. ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి (బిఆరెస్ )పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్సి,బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలలో రెగ్యులర్ జిల్లా అధికారులు దీర్ఘకాలిక సెలవులో ఉన్నందు




వలన పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయి వాటిని అవగాహన, నైపుణ్యం గల అధికారులతో భర్తీ చేయాలి.రెవెన్యూ జిల్లా అధికారిని నియమించాలి, మరియు జిల్లా మెడికల్ కాలేజీ అనుబంధంగా సి.హెచ్.సి ఆసుపత్రికి అనుసంధానం చేయడం జరిగింది. కానీ నేటికీ ఆ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య,వైద్యేతర సిబ్బందిని భర్తీ చేయాలని కోరుతూ తూఫాన్ ప్రభావం వల్ల వరి, కంది, పత్తి పంట నష్టపోయిన రైతులను జిల్లా వ్యవసాయ అధికారులు సర్వే చేసి నష్ట పరిహారం అంచనా వేసి చెల్లించాలి. అదేవిధంగా వర్షాభావ పరిస్థితుల్లో దెబ్బతిన్న పత్తి తక్కువ ధరకు కాకుండా సీసీఐ చెల్లించే ధరకు కొనుగోలు చేయాలి. అదేవిధంగా వాంకిడి మండలం చించోలి గ్రామంలో శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో సుమారు 2009 లో 200 ఎకరాలకు పైగా భూమి తీసుకుని నేటి వరకు ఎటువంటి కార్యకలాపాలు జరపలేదు. వెంటనే శాలివాహన సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభించి వాంకిడి మండల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెనకబడిన ఆసిఫాబాద్ నుంచే అభివృద్ధిని మొదలు పెడతామని అనడం జరిగింది. కాబట్టి అట్టి నిర్ణయాన్ని బలపరుస్తూ జిల్లాలో నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు కలిపించాలని నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ సీపీఎం కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కమిటీగా కోరుతున్నాము.ఈ సమావేశంలో సీపీఎం పార్టీ కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కుషన్న రాజన్న, కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు దుర్గం రాజ్ కుమార్,గొడిసెల కార్తిక్, జాదవ్ రాజేందర్,ముంజం ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని భవిత విలీన విద్యా కేంద్రంలో జన సేన పార్టీ మరియు దివ్యాంగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు, దివ్యాంగుల సంఘం జిల్లా నాయకులు బురుగుల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్ట మొదటి సంతకం ఆరు గ్యారంటి



లపై చేయగా,రెండవ సంతకం దివ్యాంగురాలు అయినటువంటి రజిని కి ఉద్యోగం పై సంతకం చేయడాన్ని సంతోషిస్తూ,భవిష్యత్తులో దివ్యాంగులకు అన్ని సంక్షేమ పథకాల్లో,రాజకీయాల్లో అర్హులుగా చేర్చి ఆదుకోవాలని,అదేవిధంగా ప్రజా ప్రతినిదులు,అధికారులు ఎవరైనా సరే వారిని అవమాన పరిస్తే అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి సునీల్, ఐకెపి ఏపియం లక్ష్మణ్,సిబ్బంది మండల విద్యాధికారి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు

**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఆర్టీసీ డిపోలో అక్టోబర్,నవంబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.అమృత ప్రగతి చక్రం ఉత్తమ పురస్కాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీలోని ప్రతి డ్రైవర్ మరియు కండక్టర్ వీరిని ఆదర్శంగా తీసుకొని డిపో ఆదాయాన్ని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## భైంసా డివిజన్ ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా భైంసా డివిజన్ లోని ఎలక్ట్రాన్ మీడియా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోట్పెల్లి సతీష్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ బషీర్,దేవ్హే విలాస్, జనరల్ సెక్రటరీగా కుంట రాజేందర్, కోశాధికారిగా గంధం వెంకట్, వీఆర్వోగా రామకృష్ణలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.



## గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై శిక్షణ



**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**


భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల వారి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుకృపా కళాశాల EMT(Emergency Medical Technician) శిక్షకులు గణేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎవరైనా గుండెపోటుతో బాధపడుతున్నట్లయితే తక్షణమే సిపిఆర్ ద్వారా ఆ వ్యక్తిని ప్రాణాపాయ స్థితి నుండి కాపాడవచ్చునని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య భారతి రాష్ట్ర సభ్యులు డాక్టర్ ముప్పం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండే ఆరోగ్య అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.అంతేకాకుండా అల్ప ఆయుష్షు మరణాలకు కారణాలైన గుండె మరియు మధుమేహం వంటి వ్యాధులు రాకుండా చూసుకోవాలని అన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధులైన బిపి,షుగర్, ఊబకాయం వంటి జబ్బులు రాకుండా విద్యార్థి దశ నుండి జాగ్రత్త పడాలని అన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు సిపిఆర్ శిక్షణను నేర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ రషీద్, ఉపాధ్యాయులు భూషణ్,గంగాధర్,గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు అల్లకొండ నరేష్ గౌడ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన



**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పులేనగర్ లో ఎల్.కె.జి చదువుతున్న విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా భైంసా పట్టణంలోని కూరగాయల మార్కెట్ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్కెట్లో ఉన్న వివిధ రకాల కూరగాయలు ,పండ్లను పరిచయం చేసి వాటిని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను బోధించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యక్ష బోధన ద్వారా వారిలోని అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్య

శనివారం,09 డిసెంబర్ 2023

## ముధోల్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భైంసా మార్కెట్ సర్వసభ్య సమావేశం



**ముధోల్,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున వ్యవసాయ మార్కెట్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ అధికారులు పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం రైతుల సౌలభ్యం కొరకు ముధోల్ లో సబ్ మార్కెట్ యార్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు,వైస్ చైర్మన్ జెకె పటేల్ , వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## బీమా పథకాలు సామాజిక భద్రతకు భరోసాలు




**కుంటాల్,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

కుంటాల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో శుక్రవారం రోజున టీజీబి రీజనల్ మేనేజర్ డివిఎస్ రామారావు బ్యాంకు లబ్ధిదారులకు భీమా పథకాలు మరియు ఆర్థిక లావాదేవీల పైన అవగాహన కల్పించారు. అంతేకాకుండా కుంటాల మండల టిజిబి శాఖ 100 కోట్ల ఆర్థిక లావాదేవీలు జరిపినందుకు వారిని అభినందించారు. అనంతరం కుంటాల మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన హంపోలి శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మృతుడు ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ చేసుకోగా ఆ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన 20 లక్షల రూపాయల చెక్కును మృతుని భార్య గోదావరికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ భీమా పథకాలు సామాజిక భద్రతకు భరోసాలుగా నిలుస్తాయని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్క ఖాతాదారుడు భీమా పథకం చేయించుకోవాలని అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు

**భైంసా,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

భైంసా ఆర్టీసీ డిపోలో అక్టోబర్,నవంబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.అమృత ప్రగతి చక్రం ఉత్తమ పురస్కాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్టీసీలోని ప్రతి డ్రైవర్ మరియు కండక్టర్ వీరిని ఆదర్శంగా తీసుకొని డిపో ఆదాయాన్ని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 8 నవంబర్ సూర్య మేజర్ న్యూస్**




కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్నాపూర్ లో సంత్ శిరోమణి శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి వేడుకల్లో లిఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పాల్గొని,సంత్ శిరోమణి శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ శఅరిగేల మల్లికార్జున్,గాండ్లతెలికుల సంఘం రాష్ట్ర యూత్ అధ్యక్షులు&జిల్లా అధ్యక్షులు హివ్రే సందీప్,వాంకిడి సర్పంచ్ బండే తుకారాం,మాలి సంఘము నాయకులు శంకర్ పటేల్,బాబురావు,మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంధం శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ చిలువేరి వెంకన్న,టౌన్ ప్రసిడెంట్ అహ్మద్,నిసార్,గోపాల్ నాయక్,జీవన్,జిల్లా లోని గాండ్లతెలికుల సంఘం నాయకులు శంకర్ పటేల్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేంగ్రే ఆకాష్,మండల అధ్యక్షులు సెండే.మురళీ కృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు మేంగ్రే సంతోష్,బాబాపూర్ అధ్యక్షులు ఆనంద్ రావు,రవీందర్,ప్రణయ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నేతలు

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**



ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగా గెలుపొందిన పాయల్ శంకర్ ను,శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకొని, పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, రాష్ట్రవ్యాప్తంగా బిజెపికి సంపూర్ణంగా మద్దతు ఇచ్చిన నేపథ్యంలో వారి పిలుపును గౌరవించిన నియోజవర్గ పరిధిలోని,మాదిగ ఉప కులాల ప్రజలు నా గెలుపుకు నిండు మనసుతో సహకరించిన వారికి ముఖ్యంగానా గెలుపు కోసం కష్టపడ్డా,ఎమ్మార్పీఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శిలు ఆరెపల్లి సురేష్ మాదిగ, గడ చంద మోహన్ మాదిగ,సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, మచ్చ గంగయ్య మాదిగ,ఇంద్ల రాజు మాదిగ ఆరెపల్లి గణేష్ మాదిగ,పలు మండలాల అధ్యక్షులు అల్లకొండ రవి మేకల జితేందర్ చిట్టీ రవి రోడ్డ రాజశేఖర్, రాకేష్,దుబ్బాక చందు మాదిగ,మోడీ పల్లి మనోజ్ మాదిగ, తరుడి శంకర్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు..

## ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**

ఇచ్చోడ మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరట్టు ఉత్సవం వైభవంగా కొనసాగింది. మహిళలు మంగళ హారతులతో,గురు స్వాములు,స్వాములు,కన్నె స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని చక్కటి భక్తి పారవశ్యం తో చక్కటి భక్తి పాటలపై నృత్యాలు చేస్తూ అయ్యప్ప ఆలయం నుండి మండల కేంద్రంలోని ప్రధాన దారుల గుండా సాగి హనుమాన్ సాయి ఆలయం వరకు,చక్కటి శోభ యాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాస్ రెడ్డి,కొండా హరి ప్రసాద్,బద్ధం పురుషోత్తం రెడ్డి,శ్యాం సుందర్ రెడ్డి,కళ్లెం దయాకర్ రెడ్డి , అయప్ప స్వాములు,ఆలయ కమిటీ సభ్యులు కరణ్ సింగ్,సాయి,శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




సూర్య



# దీపం శాపంగా మారింది





## -పత్తి అమ్మిన 20 వేలు నగదు దగ్ధం
## -బాధితులకు అండగా నిలిచిన బీఎస్పీ,బీజేపీ నాయకులు

**చింతలమానేపల్లి ,డిసెంబర్08,సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని బాబా సాగర్ గ్రామంలో రెక్క ఆడితే డొక్కా ఆడని పరిస్థితుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి దీపం శాపంగా మారింది,వివరాలలోకి వెళ్ళితే బాబా సాగర్ గ్రామానికి చెందిన కారు నిలేష్,స్వప్న ,ఇద్దరు కుమార్తెలు కలరు .గురువారం రాత్రి వెలుగు కోసం దీపం ను ముట్టించాగా దీపం సమీపంలో టీవీ టేబుల్ పైన బట్టలు ఉండడంతో బట్టలకు నిప్పు అంటించుకుని ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది, టేబుల్ డెస్క్ లో పత్తి అమ్మి ఉంచిన 20వేల నగదు,బట్టలు, విలువైన పత్రాలు , ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ లు పూర్తి గా కాలిపోవడంతో బాధితులు కన్నీరు మున్నీరు అయ్యారు. ప్రభుత్వం నుంచి సాయం అందించాలని బాధితులు వేడుకున్నారు.

### బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం చేసిన నాయకులు



కుటుంబ బాధితులకు సర్పంచ్ కుమారుడు,వార్డు సభ్యుడు కత్తెర్ల భీమేష్,చింతలమానేపల్లి బీఎస్పీ పార్టీ మండల ఇంచార్చి ,ఎంపీటీసీ జాడి తిరుపతి,బీజేపీ నాయకులు గొడిసెల మహేందర్ గౌడ్,అడపా శ్రీనివాస్ , సత్పుతె రాకేష్ ,వార్డ్ సభ్యుడు నాగపూరి బాలు,వెంకటేష్ ఎలుములే కలిసి 25 కిలోల బియ్యం,నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందచేశారు.

## వివేక్ ను సన్మానించిన దివ్యాంగుల సంఘం సభ్యులు



**రామకృష్ణాపూర్, డిసెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ శాసనసభ్యునిగా నూతనంగా ఎన్నికై మొదటి సారి పట్టణానికి విచ్చేసిన డా.జి.వివేక్ వెంకట స్వామి ని పలువురు దివ్యాంగుల సంఘాల నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అండగా నిలవాలని కోరారు, ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘాల నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ, మెడపట్ల సతీష్, రమణి, శ్రీదేవి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన ఉండాలి

**నిర్మల్,నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల మహిళల రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుమాంజలి మాట్లాడుతూ షీ టీం విధులు, ఆపద సమయంలో మహిళలు విద్యార్థులు చేయవలసిన విషయాలను సూచించారు. ఆపద సమయంలో డయల్ 100, షీ టీం 8712659550 సంప్రదించాలని తెలిపారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించారు.

## ఐటీ ఫర్ ఎఫెక్టివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై శిక్షణ పొందిన డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్.**

హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో కార్యక్రమంమూడు రోజులపాటు అక్కడి కార్యకలాపాలలో భాగస్వామ్యమైన అసిస్టెంట్ ప్రొఫెసర్ బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరు బెల్లంపల్లి: బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఐటీ ఫర్ ఎఫెక్టివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ లో శిక్షణ పొందారు. హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఈనెల 5,6, 7, తేదీలలో ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి కామర్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ కాంపల్లి శంకర్ దీనికి హాజరయ్యారు. అక్కడ మూడు రోజులపాటు ఫైనాన్షియల్ తదితర అంశాలపై శిక్షణ పొందారు. కోర్సు డైరెక్టర్ కె జ్యోతి, మేనేజర్ డాక్టర్ మాధవి రావులపాటి, డైరెక్టర్ జనరల్ డాక్టర్ శశాంక్ గోయల్ ఐఏఎస్ శిక్షణ పొందినట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శిక్షణ పూర్తి చేసుకొని శుక్రవారం కళాశాలకు వచ్చిన డాక్టర్ కాంపల్లి శంకర్ ను ప్రిన్సిపాల్ ఎం గోపాల్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్, అకాడమిక్ కోఆర్డినేటర్ పి.శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందించారు.



## బీఆర్ఎస్‌కి మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత శ్రీధర్ రాజీనామా

**బెల్లంపల్లి డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులకు తన రాజీనామా లేఖను పంపినట్లు పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కలిసి బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలు 6గ్యారెంటీలకు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వా నికి భారీ మెజార్టీతో గెలిపించారు అదే నమ్మకంతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వినోద్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ని అభివృద్ధి పథంలో నడుపుతానని వారు అన్నారు.

## ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని -యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ .

**బెల్లంపల్లి డిసెంబర్ 8 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణం వల్ల తమన జీవన ఉపాధి కూలిపోతామని డ్రైవర్ వాపోతున్నారు. బెల్లంపల్లి పట్టణం నుండి మరియు నియోజకవర్గ పరిధిలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లకు తగు సూచనలు తెలియజేసిన బెల్లంపల్లి ఆటో యూనియన్



అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ నూతన ప్రభుత్వం ద్వారా ప్రారంభించే ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం సునామీని ఎదుర్కోవడం ఎలా అని ఆటో డ్రైవర్లకు తగు సూచనలు తెలియజేశారు ప్రతి ఒక ఆటో డ్రైవర్ ధైర్యాన్ని కోల్పోకండి రేపటి నుండి పది రోజుల వరకు ఓపికతో ఆటోలు నడుపుకోండి కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లని రోడ్డుపై విడిచి పెట్టవు మనకంటూ ఒక దారి చూపిస్తాయి అప్పటివరకు ఎదురుచూద్దాం తొందరపాటుగా మనకు మనమే ఏదో ఊహించుకోవాల్సిన అవసరం లేదు పది రోజుల తర్వాత మన ఆటో డ్రైవర్ల ఒక ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు సాగుదాం బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ అన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మీద అవగాహన ఉండాలి

**నిర్మల్,నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల మహిళల రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సుమాంజలి మాట్లాడుతూ షీ టీం విధులు, ఆపద సమయంలో మహిళలు విద్యార్థులు చేయవలసిన విషయాలను సూచించారు. ఆపద సమయంలో డయల్ 100, షీ టీం 8712659550 సంప్రదించాలని తెలిపారు. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించారు.



## సైబర్ నేరాలపై అవగాహన



**నిర్మల్,నవంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని వెంగపేట్ గ్రామంలో శుక్రవారం ఏఎస్సై దేవన్న ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై మాట్లాడుతూ అంతర్జాలంలో జరుగుతున్న మోసాలను గ్రామస్తులకు వివరించారు. మొబైల్ ఫోన్లో వచ్చే ఓటిపిలను ఎవరికి చెప్పవద్దని సూచించారు.కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో లైంగిక వేధింపుల నివారణ-2023





**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

మహిళా ఉద్యోగులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో విధులు నిర్వహిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ-2023 కార్యక్రమంలో ఇన్చార్జి జీఎం ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఎస్. శ్యాంసుందర్ అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఇంటర్నల్ కమిటీ మెంబర్స్ సెక్సువల్ హరాస్మెంట్ ఆఫ్ ఉమెన్ యట్ వర్క్ ప్లేస్ ఆక్ట్-2013 పై మహిళా ఉద్యోగినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జనరల్ మేనేజర్ ఏ.రాజేశ్వర్ రెడ్డి, ఎస్. శ్యాంసుందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పని ప్రదేశాలలో లైంగిక వేధింపులకు గురైనట్టయితే సంబంధిత ఇంటర్నల్ కమిటీ మెంబర్లకి ఫిర్యాదు చేయాలని, ఇట్టి సమస్యల పరిష్కారానికి ఈ కమిటీని నిర్ణయించామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం మైత్రేయ బందు, ఇంటర్నల్ కమిటీ మెంబర్స్ డివై సీఎంవో ఉష, ఎస్టేట్ అధికారి కుమారస్వామి, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయిని అనుపమ, కార్యాలయ సూపరింటెండెంట్ అనంతలక్ష్మి, జిఎం కార్యాలయ మహిళా ఉద్యోగినులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేగా మొదటిసారి విచ్చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**



ఎమ్మెల్యే గా గెలిచి చెన్నూరు నియోజకవర్గం పర్యటనలో భాగంగా శుక్రవారం మొదటిసారి రామకృష్ణపురం పట్టణానికి విచ్చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు,ముందుగా స్థానిక రామాలయం వద్ద గల తెలంగాణ రాష్ట్ర సాధనకై అసలు బాసిన అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించడం జరిగింది, అనంతరం కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించారు, ఆయన సూపర్ బజార్ చౌరస్తాలో గల కాంగ్రెస్ పార్టీకార్యాలయము, సీపీఐ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, తన గెలుపు కోసం పనిచేసిన స్థానిక ప్రజలకు, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్, సిపిఐ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రామడుగు లక్ష్మణ్, మిట్టపల్లి శ్రీనివాస్, గోపతి రాజయ్య, రఘునాథ్ రెడ్డి, పల్లె రాజు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతున్న సంగాన్ని గెలిపించండి

### ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి సెక్రెటరీ శైలేంద్ర సత్యనారాయణ

**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

ఎల్లప్పుడూ సింగరేణి కార్మికుల సమస్యలపై పోరాడుతున్న ఏఐటీయూసీ ని గెలిపించాలని ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి సెక్రెటరీ శైలేంద్ర సత్యనారాయణ కార్మికులను కోరారు. శుక్రవారం కేకే ఓసి అవరణలో గనీ కార్మికులను ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ కలిసి కేకే ఓసి లోని పలు సమస్యలపై కార్మికులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు హెచ్ఆర్ఏ, క్వార్టర్స్, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్, పలు సమస్యల పై పోరాటం చేసి సాధిస్తామని కార్మికులకు బరోసా కల్పించారు. ఈ నెల 27 న జరిగే యూనియన్ ఎలక్షన్ లలో ఏఐటీయూసీ చుక్క గుర్తు పైన ఓటు వేసి గెలిపించాలని కేకే ఓసి కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసి పిట్ కమిటీ సభ్యులు మర్రి కుమార స్వామి, రాజేష్ యాదవ్, గోపతి సత్యనారాయణ, సోప్పరి మల్లేష్, సుదర్శన్, రాంచందర్, తోట శ్రీనివాస్, రాజేశం, వెంకటేశ్వర్లు, నర్సయ్య, సురేష్ తధితరులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తాం -బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను తప్పకుండా అమలు చేస్తామని,బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడే గజేందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు,ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజె రెండు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమల్లోకి తెచ్చారని సూచించారు.శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా,రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కలిపించారని అన్నారు.సోనియా గాంధీ జన్మదిన వేడుకలను బోథ్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు, తెలిపారు. అదేవిధంగా భోథ్ తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించే కార్యక్రమం కూడా ఉంటుందని సూచించారు ఇట్టి కార్యక్రమనికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అందరూ సమయానికి హాజరయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు.ఈ సమావేశంలో నాయకులు పసుల చంటి తదితరులు పాల్గొన్నారు.

### 11వ వేతన ఒప్పందం పలు పెండింగ్ సర్క్యులర్లు విడుదల

**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

11వ వేతన ఒప్పందంతో పాటు పలు పెండింగ్ సర్క్యులర్లను కోలిండియా యాజమాన్యం విడుదల చేసింది. 11వ వేతనంకు సంబంధించిన కార్మికులకు రావాల్సిన అలవెన్స్ లపై గతనెల స్టాండర్డ్ డైజేషన్ సమావేశంలో జాతీయ సంఘాలతో డిమాండ్ చేసిన విధంగా శుక్రవారం కోలిండియా యాజమాన్యం తన అనుబంధ కంపెనీలతోపాటు సింగరేణి యాజమాన్యానికి కూడా సర్కులర్లను పంపింది. ఇందులో ముఖ్యంగా కార్మికులకు చెల్లించాల్సిన ఎల్ టి సి, ఎల్ ఎల్ టి సి లను పెంచుతూ కొత్తగా 11వ వేతన ఒప్పందంలో అగ్రిమెంట్ చేసుకున్న పితృత్వ లీవులు, స్టడీ లీవ్ లపై సర్కులర్లతో పాటు జీతం లీవులను 11వ వేతన ఒప్పందం ప్రకారం పెంచినట్లుగా 150 రోజులకు నిలువ ఉంచుకునే విధంగా సర్కులర్లను జారీ చేసింది. వీటి ఆధారంగా సింగరేణి యాజమాన్యం మళ్లీ ఆయా ఏరియాలకు సర్కులర్లను జారీ చేయాల్సి ఉంటుంది.

### 27వ తేదీన జరగనున్న సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటియుసిని తప్పక గెలిపించండి

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 08, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సిఎస్పి లో శుక్రవారం జరిగిన గేట్ మీటింగ్ సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ అలీ పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 27వ తేదీన సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సింగరేణి కార్మికులు చుక్క గుర్తు అయిన ఏఐటీయూసీకి అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి అధిక మెజారిటీ తో ఏఐటీయూసి నీ అధికార గుర్తింపు సంఘం గా గెలిపించవలసిందిగా కోరారు, ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నీ చిత్తుచిత్తు ఓడించినట్టుగా జరగనున్న కార్మిక సంఘం ఎన్నికల్లో కూడా అధికార సంఘం అయినా టీబీజీకేస్ ను కూడ చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు, రెండు సంవత్సరాలకు ఒకసారి జరగవలసిన సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలను అధికార టిఆర్ఎస్ పార్టీ ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకుంది, ఒకవేళ ఎన్నికలు జరుగుతే ఓడిపోతామని భయంతో కాలయాపన చేస్తూ వచ్చింది చివరకు హైకోర్టు ఉత్తర్వులతో ఎన్నికలకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది, కానీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మళ్లీ వాయిదా పడి ఈ డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలను నిర్వహించనున్నారు కావున నిత్యం కార్మికుల సమస్యలపై పోరాడే ఏఐటీయూసీని గెలిపించాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కేంద్ర కార్యదర్శి అక్బర్ అలీ బ్రాంచ్ కార్యదర్శి ఎ.ఆంజనేయులు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయ లింగయ్య ఓసి ఫిట్ సెక్రటరీ సంపత్ పాల్గొనడం జరిగింది.

### గుర్తు తెలియని శవం లభ్యం

**మందమర్రి టౌన్, డిసెంబర్ 8, సూర్య మేజర్ న్యూస్.**

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం, అంబేద్కర్ విగ్రహం సమీపంలో నలుపు పూల చొక్కా ధరించిన సుమారు 25 నుంచి 30 ఏళ్ల వయస్సు గల ఒక గుర్తు తెలియని వ్యక్తి శవమై కనిపించాడనీ తెలిపారు. స్థానికులు పోలీసులకు తెలుపడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతిని వేషధారణను బట్టి యాచకుడిగా ఆకలికి తాళలేక, చలి తీవ్రతతో అనారోగ్యంతో మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, ఇతనికి సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.